ఇద్దరం కబుర్లలో పడ్డాము ఇంతలో స్టేజ్ దగ్గరనుంచి ఒక ఆడగొంతు విని పించేసరికి అటు చూశాను ఆమె పాడే పాట వినేసరికి ఆశ్చర్యపోవడం నావంతు అయ్యింది ఆమె ఓ అన్నమయ్య కీర్తన పాడుతోంది ముఖ్యంగా ఆమె గొంతులో ఉన్న మాధుర్యం నన్ను ముగ్ధుణ్ణిచేసింది ఎవరో అనుభవమున్న శాస్త్రీయ విద్వాం సురాలు పాడుతున్న అనుభూతి కలిగింది అప్పటిదాకా ఇలాంటి ప్రదేశాల్లో పాటలు పాడే వాళ్లమీద నాకు చాలా చిన్నచూపు ఉంది మత్తులో ఉన్న కష్టమర్లని రెచ్చ గొట్టే చవక'బారు' పాటలు పాడతారనీ, ఇలా ఏవో దురభిప్రాయాలు అలాంటివి ఈమె పాట వింటుంటే నా అపోహలన్నీ తుడిచిపెట్టుకుపోతున్నాయి ఇదే కనుక రికార్డు చేసి శోభారాజ్ పాట అంటే నిస్సందేహంగా నమ్ముతారు అంతటి మాధుర్యం ఉంది ఆమె గొంతులో

చుట్టూ చూశాను చాలా మంది మత్తులో తోగుతున్నారు సంతోషాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికీ, బాధని మర్చి పోవడానికీ రెండిటికీ 'మందే' మందు అయింది ఈ నవీన ప్రపంచంలో

ఇటువంటి చోటా ఈమె అన్నమయ్య కీర్తన పాడుతోంది? ఏ ఇళయరాజానో, మహదేవనో ఈమె పాట వింటే ఒక అద్భుతగాయనిగా తీర్చిదిద్దగలరనిపిస్తోంది 'ఏమిట్రా ఉలుకూ పలుకూ లేదు? ఎవ రైనా తెలిసిన వాళ్ళు కనబడ్డారా ఏమిటి కొంపదీసి? నవ్వుతూ అడిగాడు సూర్యం

నేనేమి ఆలోచిస్తున్నానో వాడితో ఎలా చెప్పను? చెప్తే ఫూల్ అని తిడతాడు అందుకే ఓ చిరునవ్వు నవ్వి ఊరుకు న్నాను కొన్ని కొన్ని ఆలోచనలు అనవ సరమైన వారిదగ్గర చర్చిస్తే వాటి విలువ తగ్గడమే కాకుండా మనమీద విమర్శలు కూడా వస్తాయి ఈమె ఇక్కడ ఎందుకు పాడుతోందో? ఏ దుర్భర దారిద్ర్యమో, లేక అంతకంటే అలవికాని పరిస్థితులో ఆమె లోని అద్భుతగాన కళని ఇలా అడవికాచిన వెన్నెల చేస్తున్నాయో? అనుకున్నాను

ఇంతలో ఎవరో ఆమె దగ్గరకు వెళ్ళి అయిదు రూపాయలు ఇచ్చారు ఆమె అతనికి కృతజ్ఞతలు చెప్పి మళ్లీ పాట కొనసాగించింది

అప్పుడు కలిగింది నాలో చైతన్యం అంతవరకూ ఆమెమీద సానుభూతి తప్ప ఏం చేయగలిగాను నేను? ఏ ఇళయరాజాయో ఆమెను పైకి తీసుకొస్తే బావుణ్ణను కుంటున్నాను గానీ నాకు చేతనైనంతలో నేనేమి చేశాను? వెంటనే లేచాను చేయి కడుక్కుని జేబులో చూశాను యాభైరూ పాయల కాగితం ఉంది బయటకి తీసి తిన్నగా స్టేజీ దగ్గరకు వెళ్ళాను ఆమె చేతిలో పెట్టి రెండు చేతులూ జోడించి మనస్ఫూర్తిగా అన్నాను

"మీలోని అద్భుతమైన విద్వత్తుకి ఈ చిన్న బహుమతి దయచేసి స్వీకరిం చండి"

ఆమె సంభ్రమంగా చూసింది నావైపు

ముందు టేబిల్ దగ్గరున్న వ్యక్తి ఆశ్చ ర్యంగా నావైపు చూసి ప్రక్కనున్నతనితో అంటున్నాడు

"డోసు ఎక్కువైనట్టుందిరోయ్ గురు డికి"

నాకు కోపం రాలేదు సరికదా నవ్వొ చ్చింది అందులో అతని తప్పేముంది అతను అలవాటుపడిన వాతావరణం అటు వంటిది ఈరోజు ఇక్కడికి రావడం వల్ల ఎంత మంచి జరిగింది! పొట్టకూటి కోసం ఇలాంటి చోట్ల పాటలు పాడేవా ళ్ళమీద నాకున్న దురభిప్రాయాలు సమూ లంగా తుడిచిపెట్టుకు పోయాయి పైగా ఒక కళాకారిణికి నాకు చేతనైన సహాయం చేయగల అవకాశం దొరికింది

అన్నింటికంటే ముఖ్యమైనది

ఒక బార్‌లో అంత మంది ముందు నడిచి వెళ్ళి ఆమెకి బహుమతి ఇస్తున్నప్పుడు ఎవరైనా చూస్తారేమోనన్న భయాన్ని నేను పూర్తిగా జయించాను

